# కర్నూలు । నంద్యాల వార్త

30 నవంబరు , 2023 గురువారం పేజీలు 4


## భల్లాల దేవ పాత్రను తలపించేలా.. సీఎం జగన్ వైఖరి

- గత టీడీపీ హయాంలోనే అవుకు టన్నెల్‌లో 80శాతం పనులు పూర్తి
- 20శాతం పనులు కూడా చేయకుండా గొప్పలు చెప్పకుంటున్న వైకాపా ప్రభుత్వం
- పనులు మొత్తం పూర్తికాకుండానే రాజకీయ లబ్దికోసమే టన్నెల్ ప్రారంభోత్సవం : మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లెరూరల్,నవంబర్29,ప్రభాతవార్త:** బాహుబలి చిత్రంలో నటించిన ప్రభాస్ ఏ విధంగా అయితే కష్టపడి శత్రువులను అంతమొందించాడో ఈ క్రమంలో భల్లాల దేవుడు చివరి నిమిషంలో ఒక గద విసిరి మొత్తం ఆయననే అంతమొందించినట్లు గత తేదేపా హయాంలో చంద్రబాబు నాయుడు అవుకు టన్నెల్‌కు సంబంధించి రూ.401కోట్ల నిధులు వెచ్చించి 80శాతం మేర పనులను పూర్తి చేయడం జరిగిందని ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రూ.108కోట్లతో రివర్స్ టెండరింగ్ వేయించి నాలుగున్నరేళ్లుగా 20శాతం పనులు పూర్తి చేయడానికి నానా తంటాలుపడి,ఇంకా రూ.30కోట్ల పనులు మిగిలి ఉండగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవుకు టన్నెల్ ప్రారంభోత్స వానికి రావడం సిగ్గుచేటని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విలేకరులతో సమావేశాని ౖ నిర్వహించారు.ఇందులో భాగంగానే ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అవుకు టన్నెల్‌కు సంబంధించి 80శాతం మేర పనులను పూర్తిచేస్తే నేడు సొమ్ము ఒకరిది సోకకరిదన్నట్లు ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అవుకు టన్నెల్‌ను ప్రారంభించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావడం దారుణమన్నారు.కేవలం ఎన్నికలు దగ్గర పడుతున్నాయని రాజకీయ లబ్ధి కోసం,ప్రజలను మభ్యపెట్టడానికే జగన్‌మోహన్‌రెడ్డి ఆర్భాటం చేస్తున ౖరన్నారు.సీఎం జగన్ జీవితంలో భల్లాలదేవ జీవితం లాంటిందని బాహుబలి లాంటి చంద్రబాబు అవుకు...

2లో

## ప్రజా సంక్షేమమే.. జగనన్న ధ్యేయం..!

- యువనేత జయమనోజ్‌రెడ్డి



**ఆదోనిటౌన్, నవంబర్29, ప్రభాతవార్త;** ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని, ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా పెట్టుకుందని, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువనేత జయమనోజ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం అందించడమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం 14వ వార్డు చిన్నమార్కెట్ వద్ద వార్డు ఇన్‌చార్జి రామలింగేశ్వర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయమనోజ్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ బోయ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి జిలేకాబీ, లింగాయతీ కార్పొరేషన్ డైరెక్టర్ మంజుల, పట్టణాధ్యక్షుడు దేవాతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు గడప గడపకు తిరిగారు. ఇంటింటికి తిరుగుతూ జయమనోజ్‌రెడ్డి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఇంటా జయమనోజ్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ ప్రజలు అభిమానంగా పలకరించారు. ప్రజల కష్టాలు, సాధకబాధకాలను వింటూ ఆయా సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని భరోసానిచ్చారు. అక్కా చెల్లెమ్మలకు ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, జగనన్న చేయూత, అమ్మ ఒడి, విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ, ఫాస్టర్లకు, నాయి బ్రాహ్మణులకు, పూజారులకు అండగా నిలుస్తోందన్నారు. గత టీడీపీ హయాంలో ఒక్క సంక్షేమ పథకం కూడా అందిన పాపాన పోలేదన్నారు. ఆ పార్టీ కార్యకర్తలు, అనుచరులు జన్మభూమి కమిటీల సభ్యులే దోచుకొని దాచుకునేవారన్నారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జగనన్నను గెలిపించుకుందాం, మరిన్ని సంక్షేమ పథకాలను పొందుదామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షులు దేవా,, నాయకులు సన్ని, శ్రీనివాసరెడ్డి, కామాక్షి నారాయణ, అజీమ్, ఈశ్వర్, మల్లికవ్వ, చలపతి, జిల్లా ఉపాధ్యక్షుంలాఉ జులకబి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింములు, జలీల్, మణి, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రూ.280 కోట్లతో.. పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన..!

- వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

- రూ.21.40 కోట్లతో గుట్టపాడు క్లస్టర్‌లో మౌలిక వసతులు ఏర్పాటు
- వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

జిల్లాలో గుట్టపాడు క్లస్టర్‌లో మౌలిక వసతులు, ఓర్వకల్లు మెగా ఇండస్ట్రీయల్ పార్కులో ఫార్మస్యూటికల్స్ పరిశ్రమల ఏర్పాటుకు, పత్తికొండ మండలంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు బుధవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు.



2లో

**కర్నూలు న్యూసిటి, నవంబరు 29, ప్రభాతవార్త:** జిల్లాలో గుట్టపాడు క్లస్టర్‌లో మౌలిక వసతులు, ఓర్వకల్లు మెగా ఇండస్ట్రీయల్ పార్కులో ఫార్మస్యూటికల్స్ పరిశ్రమల ఏర్పాటుకు, పత్తికొండ మండలంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు బుధవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టరు డా.జి.సృజన, పాణ్యం, పత్తికొండ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కంగాటి శ్రీదేవి, కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయ మనోహరి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల ౣం మహేశ్వర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో రూ.21.40 కోట్లతో 219 ఎకరాల్లో ఓర్వకల్లు మండల గుట్టపాడు క్లస్టర్‌లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రోడ్లు, కాల్వలు, విద్యుత్ సదుపాయాలు కల్పించి పారిశ్రామిక వేత్తలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈపనులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారన్నారు. అదేవిధంగా ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ పార్కులో....

## ఓట్ల అవకతవకలపై.. జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు

**కర్నూలు న్యూసిటి, నవంబరు 29, ప్రభాతవార్త:** అధికార వైకాపాకు ఓటమి భయం పట్టుకుందని అందుకే తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని, అనర్హుల ఓట్లను తొలగించాని ఓటర్ల జాబితాలో చోటు చేసుకుంటున్న అవకతవకలను సరిదిద్ది తగిన చర్యలు తీసుకోవాలని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జీలు టీజీ భరత్, కెఇ శ్యాంబాబు, అకేపోగు ప్రభాకర్, బివి జయనాగేశ్వర్‌రెడ్డి, కెఇ ప్రభాకర్‌లతో కలిసి జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎల్లప్ప,సత్రం రామకృష్ణుడు, జేమ్స్, ఎల్‌వి ప్రసాద్‌లు పాల్గొన్నారు.



## లారీని ఢీకొన్న ఆటో... తండ్రి మృతి..!



- కుమారుడికి గాయాలు

**గడివేముల, నవంబర్29, ప్రభాతవార్త;** బూజనూరు గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గడివేముల గ్రామానికి చెందిన వ్యక్తి మరణించగా, అతని కుమారుడికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గడివేముల గ్రామానికి చెందిన ఫిర్యాది రమిజాబీ ఫిర్యాదు మేరకు ఫిర్యాది భర్త అయిన అబ్దుల్‌రజాక్, ఫిర్యాది కుమారుడు అజ్మతుల్లాలు కూరగాయలు అమ్మేందుకు వారి సొంత ఆటో(ఏపీ21టీఎక్స్6812)లో వెళ్తూ బూజునూరు గ్రామం దాటిన తర్వాత వై.ఎన్.పెట్రోల్ బంక్ ముందు లారీ (టీఎస్29టీఏ9585) దాని డ్రైవర్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా లారీని రోడ్డుపై ఆపాడు. ఫిర్యాది భర్త ముల్లాఅబ్దుల్ రజాక్ మరణానికి, ఆమె కుమారుడైన ముళ్ల అజ్మతుల్లాకు గాయాలయ్యాయి. డ్రైవర్ గంగోలు నాగరాజుపై మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.



## నేడు అవుకు టన్నెల్.. ప్రారంభోత్సవానికి సీఎం రాక..

- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**అవుకు, నవంబర్29, ప్రభాతవార్త:** గాలేరు నగరి సుజల స్రవంతి పథకం ద్వారా అంతర్గతమైన అవుకు టన్నెల్‌ను గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు.సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఉదయం 10.30గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో బయలుదేరి 11.25గంటలకు ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌కు చేరనున్నట్లు అనంతరం ఓర్వకల్లులో హెలికాప్టర్ ద్వారా 11.45గంటలకు అవుకు మండలంలోని మెట్టుపల్లె హెలిప్యాడ్‌కు చేరనున్నారు.హెలిప్యాడ్ వద్ద ప్రజాప్రతినిధులను కలుసుకోను న్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా 12గంటలకు టన్నెల్ సైట్‌కు చేరుకుని మధ్యాహ్నం 12.05గంటలకు అవుకు టన్నెల్-2 నుండి నీటిని విడుదల చేయనున్నారు.అనంతరం టన్నెల్ వద్ద ఏర్పాటుచేసిన ఫోటోఎగ్జిబిషన్‌ను తిలకించి అక్కడ ఉన్న పైలాన్‌ను ఆవిష్కరించనున్నారు. అనంతరం తిరిగి రోడ్డు మార్గం ద్వారా మెట్టుపల్లె హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ స్థానిక నాయకులతో మాట్లాడనున్నారు.ఇందుకు సంబంధించిన బందోబస్తును అధికారులు కట్టుదిట్టంగా చేశారు.ప్రారంభోత్స వం సందర్భంగా మ్యాక్స్ ఇన్ ఫ్రా లిమిటెడ్ కంపెనీ క్యాంప్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నిమిత్తం బందోబస్తుకు విచ్చేసిన పోలీస్ అధికారులకు సిబ్బందితో నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సమావేశం నిర్వహించారు.ఎటువంటి రిమార్కులు లేకుండా విధుల్లో పూర్తి బాధ్యతతో కేటాయించిన విధులను నిర్వహించాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇద్దరు డీఎస్పీలు,పది మంది సీఐలు,26 మంది ఎస్ఐలు,108మంది ఏఎస్ఐలు, 173మంది కానిస్టేబుళ్లు, 60 మంది మహిళా పోలీసులు, డబ్ల్యూపీసీ 18 మంది, హోంగార్డులు 114మంది, ఏఆర్ పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీస్ బృందాలను బందోబస్తు విధులకు కేటాయించినట్లు ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలియజేశారు.



## భూ పంపిణీతో పేదలకు.. శాశ్వత ప్రయోజనం..!

- బడుగు,బలహీన వర్గాల భూములపై సకల హక్కులు కల్పిస్తున్న సిఎం జగన్ : మంత్రి గుమ్మనూరు

**ఆలూరు, నవంబరు 29,ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూ పంపిణీతో పేదలకు శాశ్వత ప్రయోజనం కల్పించారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్‌హాల్ నందు ఆలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన అసైన్డ్‌మెంట్ వ్యవసాయ భూమి పట్టాలు మరియు వ్యవసాయ స్వేచ్ఛ సంపూర్ణ భూమి హక్కు పత్రముల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి తొలివిడతగా అసైన్డ్‌మెంట్ కమిటీకి సంబంధించి 712పట్టాదారులకు గాను 887.11ఎకరాల విస్తీర్ణ భూములకు పట్టాలు అందచేసి వాటికి సమగ్రమైన రికార్డులను అందచేశారు. 20సం॥లు భూమి కొనుగోలు పథకం ఇచ్చిన భూమికి హక్కు కల్పించి సంబంధించిన పట్టాలు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా మంత్రి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. భూములకు సంబంధించి 495మంది పట్టాదారులకు 834.51ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా అందచేశారు. గత ప్రభుత్వం పేదలకు భూపంపిణీపై చొరవ చూపలేదన్నారు. 2004-09 కాలంలో వైఎస్సార్ హయాంలో పేదలకు భూ పట్టాల పంపిణీ జరిగిందన్నారు. ఇప్పుడు జగన్ పాలనలో చారిత్రాత్మకంగా భూపట్టాల పంపిణీ,వందేళ్ల తర్వాత రీసర్వే జరుగుతుందన్నారు. అన్ని హక్కులతో ఇస్తున్న భూములను ఎటువంటి పరిస్థితుల్లోనూ అమ్ముకోరాదని సూచించారు. నిరుపేదలకు సంక్షేమం,అభివృద్ధి ఆశ్రయాలను కల్పించడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సచివాలయాలు,వాలంటరీల వ్యవస్థతో గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యానికి సిఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. బడుగు,బలహీన వర్గాలకు జగన్ పెద్దపీత కల్పించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి,పత్తికొండ రెవెన్యూ విభాగపు అధికారి రామలక్ష్మి,ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ,ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,మండల కన్వీనర్ వీరేష్,ఎంపిపి రంగమ్మ,అన్ని మండలాల జడ్‌పిటిసిలు,ఎంపిపిలు,ఆలూరు,హొళగుంద,హాలహర్వి తహశీల్దార్లు రామాంజనేయులు, హుసేన్‌సాబ్, మల్లికార్జున స్వామి, ఆర్ఐ దినోజ్ రాజశేఖరన్, విఆర్‌ఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## డీ పట్టాల పేరుతో వైసీపీ నాయకుల దోపిడి - మాజీ ఎమ్మెల్యే బీసీ



**అవుకు,నవంబర్29,ప్రభాతవార్త:** గతంలో అవుకును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ప్రగాల్బాలు పలికి ఎటువంటి అభివృద్ధి చేయలేదని టీడీపీ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విమర్శించారు.బుధవారం అవుకు పట్టణంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,స్థానిక టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రజావేదిక పై గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ గత నాలుగున్నరేళ్లుగా అవుకులో అభివృద్ధి అనేది లేకుండా పోయిందని అవుకు ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆయన ఆరోపించారు.ఎస్సార్బీసీకి సంబంధించినటువంటి ఇళ్ల పట్టాలు ఎటువంటి అనువైన యోగ్యంకావని అలాగే డీ పట్టాలు రైతులకు అనువైనవికావని వ్యవసాయానికి పనికిరానివని అవి ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఎక్కడైనా అనువైన భూములు ఉంటే వాటిని నిరుపేద రైతులకు ఇవ్వకుండా వైసీపీ కార్యకర్తలకు,నాయకులకు ఇచ్చి పేదరైతుల పొట్టకొడుతున్నారని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా అవుకు పట్టణంలో 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.3.15 కోట్లతో చేసిన అభివృద్ధిని లెక్కలతో సహా గ్రామ ప్రజలకు వివరించారు.టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరమణ నాయక్,తిక్కన్న,అవుకు మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ అరుణ్ కుమార్‌నాయక్,యూనిట్ ఇన్‌చార్జ్ దంతెల రమణ,తెలుగుయువత అధికార ప్రతినిధి ఎస్.వెంకట రాముడు నాయక్,బూత్ ఇన్‌చార్జ్ పురుకోస శ్రీను, తిరుమల నాయక్, జయశివుడు, షేక్షావలి, బోయ జగన్, ఇస్మాయిల్, ఓబులేసు, సూరి, మహేష్, జనసేన నాయకులు అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఊడల మర్రి చెట్టు కూల్చివేతను అడ్డుకున్న గ్రామస్థులు

**జూపాడుబంగ్లా,నవంబర్ 29, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం గ్రామానికి చెందిన అంజత శ్రీనివాసులు పొలం సమీపంలో వున్న 500 యేళ్ల నాటి ఊడల మర్రి చెట్టును బుధవారం నేషనల్ హైవే అధికారులు కూల్చేందుకు ప్రయత్నించగా గ్రామస్థులు అడ్డుకున్నారు. ఈ ఊడల మర్రి చెట్టుకు ఎంతో ఘన చరిత్ర వుంది. 500 యేళ్లనాటి ఈ మర్రి చెట్టు ఎన్నో పశుపక్ష్యాదులకు నీడను ఇస్తుంది. ఎంతో మందికి సేదను తీరుస్తుంది. ఉగాది పండుగ సందర్భంగా కాలనడకన శ్రీశైలం వెళ్లే కన్నడ భక్తులకు ఈ చెట్టు కిందనే అన్నదాన శిభిరం ఏర్పాటు చేస్తూ వుంటారు. ఈ అన్నదాన కార్యక్రమం వందల ఏళ్ల నుండి మర్రి చెట్టు కిందనే కొనసాగుతుంది. ఎండ వచ్చినా, వానొచ్చినా గొడుగులా రక్షణ కల్పిస్తుంది. అతి పెద్ద ఊడల మర్రి చెట్టు ఒక చోట పెరిగితే దాని చుట్టు పక్కల సూమారు 10 సెంట్ల మేర ఈ ఊడలు విస్తరించుకు పోయాయి. ఈ చెట్టు మొదలు భాగం సూమారు చుట్టూ 40 మీటర్ల వ్యాసార్థంతో వుంది. ఇంత చరిత్ర ఉన్న మర్రి చెట్టును నేషనల్ హైవే 340సిలో కూల్చివేత గురవుతుందని, 2018 సంవత్సరంలో గ్రామస్థులు రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అప్పట్లో జాయింట్ కలెక్టర్ ఈ మర్రి చెట్టు జాతీయ రహదారిలో పోకుండా రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చుతామని హామీ ఇచ్చినట్లు అజంత శ్రీనివాసులు, శివచంద్రుడు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మట్లాడుతూ ఇంతటి చరిత్ర ఉన్న మర్రి చెట్టును హైవే అధికారులు కూల్చకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. జాతీయ రహదారి రూట్ మ్యాప్ మార్చకపోతే చెట్టును కాపాడుకునేందుకు హైకోర్టును అశ్రయించనున్నట్లు వారు తెలిపారు.



## లింగాలగట్టు అక్రమ కట్టడాలపై.. అటవీశాఖ ఉక్కుపాదం..!

: నలుగురిపై కేసులు నమోదు

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్29, ప్రభాతవార్త** చట్టాలున్నా కాని చుట్టాలు అవుతాయేమో అనుకున్నారో ఏమో సుమా అటవీశాఖ నిబంధనలు ఉల్లఘించి రిజర్వపారెస్ట్ పరిదిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై అటవీశాఖ అదికారులు ఉక్కుపాదం మొపారు.శ్రీశైల మండలం లింగాలగట్టు గ్రామంలో చోటు చేసుకున్నా సంఘటన ఇది.అటవిశాఖ,వైడ్‌లైఫ్ రెండు యాక్టల ప్రకారం చెన్నయ్య,సత్యనారాయణ,నూకరాజు,కాశీరావులపై అటవిశాఖ అదికారులు పారెస్ట్ యాక్ట్ 19/67,వైడ్‌లైప్ యాక్ట్ 19/72 సెక్షన్లు జోడించి కేసులు నమోదు చేసారు.అటవిశాఖ పరిదిలో ఉన్నా ప్రాంతంలో ఎటువంటి నిర్మాణాలు జరపకూడదని నిబందనలు ఉన్నా వాటిని సైతం తుంగలో త్రోక్కి అక్రమ నిర్మాణాలు చేప్పట్టడంతో చర్యలకు ఉపక్రమించింది అటవిశాఖ.ఈక్రమంలోనే అటవిశాఖ కేసులు నమొదు చేసిందికాని అక్రమ కట్టడాలు నిర్మించిన వారిపై మాత్రం చర్యలకు ముందుకు సాగకపోవడం పలు అనుమానాలకు తావీస్తుంది. అక్రమ నిర్మాణాలు చెప ౖట్టిన వారు దరా ౖగా తిరుగుతున్నా కాని అదికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదికారులు చర్యలకు ఉపక్రమించకపోవడంలో అంతర్యం ఏమిటన్నది ప్రశ్నగానే మిగులుతుంది. అటవిశాఖ అదికారులు చర్యలకు అలస్యమెందుకు...? అదికారులకు ఏమైన రాజాకీయ నాయకులు వత్తిళ్ల వస్తున్నాయా...? లోగుట్టు మంత్రం ఏమిటన్నది వెలుగుచూడాల్సి ఉంది.

**అటవిశాఖ రైంజి అదికారి వివరణ:**

నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ పారెస్ట్ సుండిపెంట అటవిశాఖ రైంజి అదికారి నరసింహులును లింగాలగట్టు అక్రమ కట్టడాలపై వివరణ కోరగా పారెస్ట్‌యాక్ట్,వైడ్‌లైప్ రెండు యాక్ట్‌ల ప్రకారం నలుగురిపై కేసులు నమొదు చేసిన సంగతి వాస్తవమే అని అన్నారు.నిబందనలు ఉల్లగించినందుకు ఉన్నాతాదికారుల అదేశాల మేరకు కేసులు నమొదు చేయడం జరిగిందని వివరించారు.అదే విదంగా అక్రమకట్టడా నిర్మాణదారులు నలుగురు పరారిలో ఉన్నట్లు తెలిపారు.వీలైన త్వరలోని వారిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరచడం జరుగుతుందని తెలిపారు.



## విద్యార్థినికి అభినందనలు

**ఆలూరు,నవంబరు 29,ప్రభాతవార్త :** ఆలూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని గౌరీభాయ్ విశాఖపట్నంలో గిరిజన స్వాభిమాన ఉత్సవాలలో బంజారా నృత్యం ప్రదర్శించి అందరి మన్ననలు పొందిన విద్యార్థిని గౌరీభాయ్‌ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎస్ శ్రీనివాస్ కుమార్ బుధవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థిని గౌరీభాయ్,బాలిక తల్లిదండ్రులను, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో 25,26వ తేదీల్లో నిర్వహించిన జాన్ జాతీయ గౌరవ దివాస్ ఉత్సవాల్లో కర్నూలు జిల్లా ఆలూరుకు చెందిన గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని గౌరీభాయ్ బంజారా నృత్యం అందరిని ఉత్సాహపరిచిందని అక్కడ నిర్వహించిన గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబు అమ్మాయి బంజారా పాటకు డ్యాన్స్‌కు ప్రతిభ కనబరిచినందుకు గౌరీభాయ్‌ని మెమొంటో, సర్టిఫికేట్ అందచేసి అభినందించారని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు వ్యాసరచన, చిత్రలేఖనం,క్రీడా పోటీలలో చురుగ్గా పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షాహినూర్,ఆశ్రమ స్కూల్ హెచ్ఎం పి జమ్మన్న,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రంగబాబు,స్కూల్ స్టాఫ్ ఉమామహేశ్వరీ, రవి, పరమేష్, విజయ కుమారి, రాజేంద్ర, మల్లికార్జున, సూర్యప్రకాష్, ఏఎన్ఎం పాల్గొన్నారు.

## ఆటో కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**గడివేముల, నవంబర్29, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామానికి చెందిన స్వాములు ఆటో నడుపుకొని జీవనం సాగించేవాడు. కుటుంబ సమస్యలు, అప్పుల బాధ తాళలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఇంటి ముందు చల్లే సౌభాగ్య పేడరంగును తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మరణించాడు. విషయం తెలుసుకున్న గడివేముల సీఐటీయూ ఆటో యూనియన్ కార్మికులు కలిసి రూ.21,500 ఆర్థిక సాయాన్ని బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. సీఐటీయూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు ఆపద వస్తే ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆటో కార్మికులు లక్ష్మయ్య, కాంతారావు, రాజు, యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**ఆదోనిటౌన్, నవంబర్29, ప్రభాతవార్త;** సెబ్ పరిధిలోని కుంటనహాల్-బదినేహాల్ గ్రామ రహదారిలో ఎల్లెల్సీ కెనాల్ వద్ద బుధవారం బదినేహాల్ గ్రామానికి చెందిన వై.రామన్న,రామంజి అనే ఇద్దరు మోటార్ సైకిళ్లపై కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు సెబ్ సీఐ హరికృష్ణ విలేకరులకు తెలిపారు. వారి వద్ద నుంచి మోటార్ సైకిల్, ఆరు కర్ణాటక మద్యం బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ ఎస్ఐ, సిబ్బంది, ఎస్ఐ శివప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే వైసిపి ధ్యేయం

**దేవనకొండ,నవంబరు 29,ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని జడ్పిడిసి కిట్టు ,వైసిపి మండల కన్వినర్ మల్లికార్జున,ఎంపిపి భర్త లుముంబా,జేసిఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని ఐరనబండ బి సెంటర్ గ్రామ సచివాలయ పరిధిలో గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ భర్త నరసింహయ్య స్వామి అధ్యక్షతన రాష్ట్రానికి సిఎం జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఐరనబండ బి సెంటర్ గ్రామానికి సంబంధించి వైసిపి పాలనలో రూ.12కోట్ల49లక్షలు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. విద్య,వైద్య,ఉపాధి రంగానికి సిఎం జగన్ ప్రభుత్వం పెద్దపీత వేసిందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గౌరీదేవి,ఈఓఆర్డి సూర్యనారాయణ,వైసిపి నాయకులు ప్రతాప్,రామాంజనేయులు, ప్రకాష్,లక్ష్మన్న,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు పోస్టుకార్డులు చేసిన జేఎల్ఎంలు

**పత్తికొండ,నవంబర్29,ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగంలో విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కార్మికులు జేఎంఎల్ గ్రేడ్-2 గ్రామ వార్డు సచివాలయాల్లో ఉద్యోగాలు వివిధ శాఖల్లో పనిచేస్తున్నప్పటికి వీరు పూర్తిగా విధి విధానాలు సచివాలయాల కింద ఉన్నాయని వీరు సచివాలయం ద్వారా పొందుతున్న సచివాలయాల్లో పనిచేసే వీరందరికి వివిధ శాఖల ద్వారా ప్రమోషన్లు మరియు వివిధ రకాల అలవెన్సులు కల్పిస్తున్నారు.సచివాలయాల్లో నియమించబడినటువంటి జేఎల్ఎం గ్రేడ్-2 జూనియర్ లైన్‌మెన్లు విద్యుత్ సంస్థతో జీతాలు చెల్లిస్తున్న కారణంతో 24 గంటలు పని చేయించుకుంటున్నారని కాని మాకు ఎటువంటి ప్రమోషన్లుకాని,వివిధ రకాల అలవెన్సులు కాని ఏమి కూడాలేవని జూనియర్ లైన్‌మెన్ నాయకులు సుధాకర్‌రెడ్డి,పరమేష్,రామాంజనేయులు,చౌదరి,నాగరాజు,షఫిలు సీఎంకు పోస్టుకారు ్డలో తమ సమస్యలను తెలియజేస్తూ పోస్టుకార్డులను సీఎంకు పంపారు.జీతాలు తక్కువ పనిభారం ఎక్కువని గ్రామ సచివాలయాల ద్వారా ఉద్యోగాలు పొంది పనిమాత్రం సచివాలయ ఉద్యోగులకు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందని కాని విద్యుత్ సంస్థ యాజమాన్యం మీరు 24గంటలు పనిచేయాలని జేఎల్ఎంలను ఇబ్బంది పెడుతున్నారు.జీతం ఒకచోట పని మరొక చోటని సర్వీస్ రూల్స్ కూడా లేవని వారు ఆరోపించారు.ఈ మేరకు రా ష్ట్ర యూనియన్ పిలుపు మేరకు జూనియర్ లైన్‌మెన్లు గ్రేడ్-2 ఉద్యోగ సమస ్యల పై స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.జూనియర్ లైన్‌మెన్లకు సచివాలయాల ఉద్యోగుల మాదిరిగా 101 పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని లేదా విద్యుత్ యజమాన్యంలో ఉంటే సర్వీస్‌రూల్స్ అమలు చేయాలని,కేటాయించిన సచివాలయంలో పనిచేసే విధంగా చూడాలని,ఈపీఎస్ కాకుండా జీపీఎస్ కల్పించాలని,ఈహెచ్ఎస్ హెల్త్‌కార్డు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయాల జేఎల్ఎంలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జగనన్నతోనే సంక్షేమం సాధ్యం - ఎంపిపి బుగ్గన

**బేతంచెర్ల,నవంబర్29,ప్రభాతవార్త:** రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని సామాజిక వర్గాల సంక్షేమం సాధ్యమని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి,రంగాపురం మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి,సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు,నాయకులతో కలిసి వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ముందుగా గ్రామాభివృద్ధి,సంక్షేమ పథకాల కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామానికి ఖర్చుచేసిన నిధులకు సంబంధించిన బ్యానర్‌ను ఆవిష్కరించి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడులేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం,అభివృద్ధి పరుగులు పెడుతుందని వారన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకోవాలన్నదే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమ ఉద్దేశ ్యమని వారన్నారు.ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ సత్యంరెడ్డి,పలువురు నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్29,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సాక్షిగణపతి స్వామి వారికి పంచామృతాలతోనూ,ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబ డింది. స్వామివారికి విశేషపుష్పార్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాల లో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## సిమెంట్‌నగర్‌లో ఓటరు జాబితాను సరిదిద్దండి

**- డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీఎల్ఏఎస్**

**బేతంచెర్ల,నవంబర్29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిమెంట్‌నగర్ పంచాయతీలో గల ఏడు పోలింగ్‌బూత్‌ల్లో ఓటర్ జాబితాను సరిదిద్దాలని బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సత్యదేవ్‌కు గ్రామంలోని బీఎల్ఏఎస్ వినతిపత్రం అందజేశారు.ఏడు బూత్‌ల నందు మరణించినవారు,ఊరు విడిచిన వెళ్లినవారు,డబుల్ ఎంట్రీ ఉన్నవారు వివరాలను గుర్తించడం జరిగిందని వాటిని జాబితా నుండి తొలగించి అర్హత ఉన్న వారిని మాత్రమే జాబితాలో ఉండేలా చూడాలని కోరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాముడు,వాసు తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్29,ప్రభాతవార్త :** లోకకలా ్యణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## డ్రైనేజీ పనులు పూర్తి చేయించండి

**ఆదోని రూరల్,నవంబరు 29,ప్రభాతవార్త :** రెవెన్యూ భవన్ పక్కన వ్యాపార దుకాణాల ముందు మురికి కాలువ పనులు పూర్తి చేయించాలని జనసేన మండల అధ్యక్షులు ఎం తాహెచ్‌వలి,నాయకులు పులిరాజులు అధికారులను కోరారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటలక్ష్మికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ భవన్ పక్కన రెవెన్యూ దుకాణాల ముందు మురికి కాలువ పనులు దాదాపు నాలుగు నెలల నుండి చేస్తూనే ఉన్నారని ఈ పనులు దుకాణదారులు చేయించుకుంటున్నారని సమాచారం మొక్క సాయంత్రం 4గంటల సమయంలో ఓ చిన్న పాప మురికి కాలువలో పడిన సంఘటన చోటు చేసుకుందన్నారు. నిరంతరం ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారని కనుక ప్రమాదాలు జరుగకముందే చర్యలు తీసుకుని పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పాప మురికి కాలువలో పడిపోయిన సందర్భంలో అక్కడ అందరూ ఉన్నారు కనుక కాపాడగలిగారని లేకపోతే ఆ పాప పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. దుకాణదారులతో మాట్లాడి పనులు పూర్తయ్యే విధంగా లేదా ప్రభుత్వమే పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాంత, శ్యామ్, వీరేష్, నవీన్, అమరేష్, అయ్యప్ప, లోకేష్, రాము, వలి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.30వేలు చెల్లించాలి

**దేవనకొండ,నవంబరు 29,ప్రభాతవార్త :** కరువు సహాయక చర్యలు చేపట్టి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.30వేలు పరిహారం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి,సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావులు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ అరకొర వర్షాలతో పంటలు పండక నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం విడుదల చేయాలన్నారు. బ్యాంకు రుణాలను మాఫీ చేయాలన్నారు. వలసలను నివారించి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలన్నారు. పశువులకు మేత ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. కరువు సహాయక చర్యలు చేపట్టకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కోటకొండ హరిచంద్ర, నల్లచెలిమిల బజారి, కరివేముల బాలాజీ,పాలకుర్తి అశ్వద్ధామ,సుల్తాన్,శ్రీనివాసులు,కోదండ, మహమ్మద్, రాముడు,రమేష్, దస్తగిరి,వెంకటరాముడు,మిన్నల్ల,వీరస్వామి,రామాంజనేయులు,భాష,మహదేవ,మహేష్,విద్యార్థి,యువజన సంఘం నాయకులు భాస్కర్,మధు,రామాంజనేయులు,నాగేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ పున:నిర్మాణాలకు ముందుకు వస్తున్న దాతలు

**కోడుమూరు,నవంబర్ 29 , ప్రభాతవార్త ః** స్థానిక శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే పున:నిర్మాణాలకు,శ్వాస్వత అన్నదాన,కళ్యాణ కార్యక్రమాలను నిర్వరామంగా చేపట్టేందుకు స్వామి భక్తులు విరివిగా ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారు. బుధవారం ఇక్కడ పురాతన పద్దతిలో జరిగే నిర్మాణాలను తెలుసుకొని కర్నూలులో ఉన్న అచంట వెంకట సత్యనారాయణ,ధర్మపత్ని అచంట పద్మావతి దంపతులు వారి పెద్దల జ్ఞాపకార్థంతో ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డికి మూడు లక్షల రూపాయలను అందజేశారు. ఈ ఆలయంలో పేద ప్రజల వివాహాలకు రెండు రోజుల పాటు ఉచితంగా కళ్యాణ మండపాలను,వసతిని ఏర్పాటు చేయడమే గాక అన్ని సౌకర్యాలను అందజేస్తామన్నారు. చరిత్రలో నిల్చి పోయే విధంగా నిర్మాణం అవుతున్న ఈ దేవస్థానంకు తానిచ్చే సహాయం చాలా చిన్నదని,భవిష్యత్‌లో ఇంకా మా దంపతులు ఎంతో సహాయం చేయడమే గాక భవిష్యత్‌లో ఇక్కడే విశ్రాంత జీవితంను గడుపుతామని చెప్పారు. అనంతరం ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి మాటాడుతూ కోడుమూరులో ఎంతో విశిష్టతను చాటే విధంగా నిర్మాణ పనులను చేపట్టామని, దేవ దేవుడి సంకల్పంతో చేప్టిన నిర్మాణాలకు ముందుకు వస్తున్న దాతల ఔదార్యంను ఎన్నటికీ మరువలేమన్నారు.

## అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు

**వెల్దుర్తి,నవంబర్29,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సద్గురుసాయినాథ అయ్యప్పస్వామి దేవాలయం నుంచి బుధవారం రాత్రి అయ్యప్పస్వామి మాలాధారణ భక్తులు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు.స్వామిని అలంకరించి విద్యుత్‌దీపాలు ఏర్పాటుచేసి ట్రాక్టర్‌లో ఊరేగిస్తూ భక్తిపాటలు పాడుతూ ఊరేగింపు ముందు మాలాదారణ భక్తులు చిందులు వేశారు.ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ కార్తీకమాసంలో ఇలా మాలాధారణ వేసి నిష్టతో ఉన్న వారికి ఆ గ్రామానికి అంతా మంచే జరుగుతుందన్నారు. దురలవాట్లకు దూరమై మంచి మార్గంలో పయనించేలా స్వామి కృప ఉంటుందన్నారు.స్వామియే శరణం అయ్యప్ప అంటూ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు కొనసాగుతూ చివరకు ఆలయానికి చేరుకున్నారు.స్వామికి ప్రత్యేక పూజలు చేసి బిక్ష చేశారు.ఈ కార్యక్రమంలో మాలాధారణ భక్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రబీలో వరి సాగు వద్దు

**కొత్తపల్లి,నవంబర్ 29,ప్రభాతవార్త:** మండలంలో రైతులు వరి పంట సాగు చేయరాదని నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ తెలిపారు. బుధవారం శివపురం మరియు మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాలను ఏడిఏ సందర్శించి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో మహేష్, వ్యవసాయ సహాయకురాలు మౌనిక, రెవెన్యూ అధిక ఆరి బాబుమియా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందించండి

**:- టెలికాం/టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ కాకర్ల శాంతికుమార్**

**దేవనకొండ,నవంబరు 29,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందించాలని టెలికాం/టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ కాకర్ల శాంతికుమార్ అన్నారు. బుధవారం కర్నూలులోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు గౌరవ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మరియు టిఏసి చైర్మన్ డాక్టర్ సంజీవ కుమార్ అధ్యక్షతన టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మీటింగ్(టిఏసి) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ జిల్లాలో దేవనకొండ మండలం పెద్దమండలం అని దేవనకొండ గ్రామంలో గతంలో బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ టవర్ ఉండేదని ఇప్పుడు అది తీసేసి వేరే నెట్‌వర్క్ వారి టవర్‌కి కనెక్షన్ ఇవ్వడం ద్వారా బిఎస్ఎన్ఎల్ సేవలు ఇక్కడ మండల ప్రజలకు అంతరాయం కలుగుతుందని,మళ్లీ బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ టవర్ ఏర్పాటు చేయాలని ప్రతి మండలంలో ప్రభుత్వ స్థలాలు ఉంటాయని ఎంపి సహకారంతో వాటిలో బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ టవర్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మిగతా ఎస్ఐఎం(సిమ్) కంపెనీలు ప్రచారంలో ముందున్నాయన్నారు. మన సంస్థ గురించి కూడా ప్రతి మండలం,ప్రతి గ్రామంలో ఒకరోజు బిఎస్ఎన్ఎల్ సిమ్‌లు ఫైబర్ నెట్‌వర్క్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే లైన్‌మెన్లు సమస్య కూడా జిల్లాలో ఎక్కువగా ఉందని ఇంకా చాలా గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఏంపి డాక్టర్ సంజీవ్‌కుమార్ నేతృత్వంలో ఆరురిమోట్ విలేజిల్లో కొత్త బిఎస్ఎన్ఎల్ నెటవర్క్ టవర్లు మంజూరు కావడం సంతోషించదగ్గ విషయమని ఇంకా కొన్ని గ్రామాల్లో కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం రమేష్,టిఏసి మెంబర్లు తదితరులున్నారు.

## 536వ జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం

**కౌతాళంరూరల్, నవంబర్29, ప్రభాతవార్త;** కురువల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు 536వ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కురువ సంఘం మండలాధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి కురువ వీరేష్ తెలిపారు. గురువారం మండలంలోని బంటకుంట గ్రామంలో శ్రీ భక్త కనకదాసు వారి ఫోటో ఆవిష్కరణ చేపడతామన్నారు. మండలంలోని కురువలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు కురువ శివకుమార్, భీరప్ప, దేవేంద్ర, శివశంకర్, రంగస్వామి, రమేష్, హనుమేష్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**చాగలమర్రి,నవంబర్29,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,సర ్పంచ్ గోవిందయ్య,ఎంపిటిసి వెంకటరాముడులు తెలిపారు.బుధవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో 2వ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించి వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాల జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు జవాబుదారిగా పనిచేస్తున్నరన్నారు.ఈ సచివాలయం పరిధిలోని ముత్యాలపాడుతండా,తోడేళ్లపల్లె,చక్రవర్తులపల్లె గ్రామాలకు సంబంధించినటువంటి నవరత్నాలు,అమ్మఒడి,విద్యాదీవెన,ఫీజు రీఎంబర్స్‌మెంట్,రైతుభరోసా,ఇన్‌ఫుట్ సబ్సిడీ,పెన్షన్లు,ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు రూ.17,72,3,841లను ప్రజలకు అందించడం జరిగిందన్నారు.ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన ఈ ప్రభుత్వంలో వెంటనే పరిష్కరమవుతున్నాయని జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజల సమస్యలన్ని పరిష్కరించడం జరిగిందని తెలిపారు.ప్రజలకు తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేయడం జరిగిందని గత టీడీపీ ప్రభుత్వంలో ఇలా ఎప్పుడైనా జరిగిందా అని వారు ప్రశ్నించారు.తిరిగి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గంగుల బిజంద్రారెడ్డిని,ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటే ప్రజలకు ఎటువంటి సమస ్యలు ఉండబోవని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహబూబ్ దౌలా,నాయకులు గణేష్‌రెడ్డి,సాగునీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్,అంకాల్‌రెడ్డి,సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు,గిరిరాజు,సుబ్బయ్య,దస్తగిరి,వీరయ్య,మూర్తి నరసింహస్వామి,మూర్తి నరసింహస్వామి దేవాలయ చైర్మన్ సుబ్బరాయుడు,చాంద్‌బాషా,రహిమాన్,లూకా ప్రసాద్,గుర్రప్ప,రంగయ్య పాల్గొన్నారు.

## మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎ స్ డి పి ఐ సిద్ధం

**- వెలుగోడులో సోషల్ డెమొక్రిటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నేతల సమావేశం**

**వెలుగోడు, నవంబరు29,ప్రభాతవార్త :** వచ్చే సార్వత్రికల్లో రాష్ట్రంలోని కర్నూలు,నంద్యాల,నెల్లూరులోని పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాలకు సోషల్ డెమొక్రిటిక్ పార్టీ ఆఫ్ ఇండియా పోటీ చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు హఫీజ్ అత్తావుల్లాఖాన్,రాష్ట్రప్రధాన కార్యదర్శి అబ్దుల్లాఖాన్ తెలిపారు.బుధవారం వెలుగోడులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తీసుకోవల్సిన విధివిధానాలను కార్యకర్తలకు తెలియచేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియచేయాలని తెలిపారు.ప్రతి ఒక్కరు విద్యలో ప్రావీణ్యత సాధించి రాజకీయాపై అవగాహన పెంపొందించుకొని కేంద్ర-రాష్ట్రాల్లో సమర్థవంతమైన నాయకులు ఎన్నుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎ స్ డి డి ఐ నాయకులు మునస్,ఫజులుల్లాహ్,మహబూబ్ బాష,అబ్దుల కలామ్,లింకన్ రాజు,హుస్సేన్ బాష,అబ్దుల్ మెయిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నూతన మండల కమిటీ ఎన్నిక

**కౌతాళంరూరల్, నవంబర్29, ప్రభాతవార్త;** ఏబీవీపీ జిల్లా టీం ఆధ్వర్యంలో మండల కమిటీ, పట్టణ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సామాజికసేవలో భాగస్వామ్యం కావాలని, ప్రతిఒక్కరూ జాతీయభావాలు, దేశభక్తి కలిగి ఉండాలని, విద్యార్థి దశలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ఏబీవీపీ విద్యారంగ సమస్యలే కాకుండా నిర్మాణాత్మక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పున:నిర్మాణం కోసం అహర్నిషలు కృసి చేస్తుందన్నారు. చెప్పారు. వివేకానందుని మాటగా ఏబీవీపీ బాటగా వివేకానందుని అడుగుజాడల్లో నడుస్తూ నేటి విదార్థి- నేటి పౌరుడేనని బాధ్యత గుర్తు చేస్తూ అనేక మంది నాయకులను ఏబీవీపీ తయారు చేస్తుందని చెప్పారు. మండల కన్వీనర్గఆ ఖాదర్లఇంగ, కో కన్వీనర్‌గా మహేష్, సెక్రటరీగా శ్రీను, వై.నరసింహా, టౌన్ ప్రెసిడెంట్‌గా నాగరాజు, వైస్ ప్రెసిడెంట్‌గా శివాజీ, టౌన్ కార్యదర్శిగా అశోక్, నగర కార్యవర్గ సభ్యులుగా 10 మందిని ఎన్నుకున్నట్లు చెప్పారు.

## ప్రజలు మెచ్చిన జగనన్న ప్రభుత్వం



**నందికొట్కూరు,నవంబర్ 29,ప్రభాతవార్త:** నేడు రాష్ట్రంలో ఉన్నది ప్రజలు మెచ్చిన జగనన్న ప్రభుత్వం అని వైసిపి మండల అధ్యక్షుడు జి.రవియాదవ్, యం.పి.పి.మురళీకృష్ణారెడ్డి, మండల జేసిఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటటే కార్యక్రమంలో బాగంగా పల్లెకు పోదాం నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు నియోజకవర్గంలో శాప్ చైర్మన్ అండదండలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలు అర్హులై ప్రాణికంగా పార్టీలకు అతీతంగా పథకాలు ఇచ్చిన ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వారు తెలిపారు. అనంతరం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కలిమున్నిషా బేగం, మార్కెట్‌యార్డు చైర్మన్ షేక్ రాహాత్, సింగిల్ విండో చైర్మన్లు మద్దూరు సతీష్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, యం.పి.టి.సి.దేవమ్మ, నాగేశ్వరరావు, స్థానిక నాయకులు, గృహసారధులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకించాలి-వైకెపి

**వెల్దుర్తి,నవంబర్29,ప్రభాతవార్త :** జెండర్ ఆధారిత హింసకు ప్రతిఒక్కరు వ్యతిరేకించాలని వైకెపి ఏపిఎం చంద్రశేఖర్ అన్నారు.వెల్దుర్తి పట్టణంలో బుధవారం పొదుపుమహిళలకు ఏపిఎం ఆధ్వర్యంలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమంపై అవగాహన కల్పించారదు.ముందుగా పొదుపుమహిళలతో వైకెపి సిబ్బంది ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ ఇక హింసను సహించవద్దన్నారు. హెచ్‌డి సిసి కోటశ్వరమ్మ,సిసి ఫాతిమా,ఆర్ఆర్ సిసి బాలస్వామి,గ్రామైఖ్యసంఘం అధ్యక్షురాలు జగదీశ్వరి,బుక్‌కీపర్స్ శ్రీవిద్య,కళావతి,సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానంతో ప్రభుత్వ విద్య నాశనం

**:- ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైనా**

**ఆలూరు,నవంబరు 29,ప్రభాతవార్త :** నూతన విద్యావిధానంతో ప్రభుత్వ విద్య నాశనమైందని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైనా అన్నారు. బుధవారం ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 8వ మండల మహాసభలను మండల అధ్యక్షుడు పోతురాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సభకు హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మైనాలు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్యావిధానంలో సంస్కరణల పేరుతో జాతీయ నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాని పర్యావసనాలు రాష్ట్ర విద్యారంగంలో స్పష్టంగా కనబడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఈపిలో ఉన్న అంశాలన్నింటిని వేగంగా అమలు చేస్తుందనా ్నరు. విద్యా హక్కు చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి లక్ష్మినారాయణ,ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గిరిమూర్తి,రవి,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు

**కొలిమిగుండ్ల, నవంబరు 29, ప్రభాతవార్త :** నాపరాయి పరిశ్రమల యజమానులు, దుకాణాదారులు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు చేపడతామని బనగానపల్లె డివిజన్ కార్మిక శాఖ అధికారిణి శోభారాణి హెచ్చరించారు. బుధవారం కొలిమిగుండ్ల మండలంలోని విధ గ్రామాలలో బడిబాట కార్యక్రమంలో బాగంగా మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్‌కలాంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక పోటీసుల సహకారంతో మండలంలోని నాపరాతి పరిశ్రమలు, వివిధ రకాల షాపులు తనిఖీ చేశారు. 18సంవత్సరాల లోపు యువతీ యువకులతో పనులు చేపించడం నేరమని, బడి వయసు పిల్లలంతా బడిలోనే వుండాలని లేబర్ ఆఫీసర్ శోభారాణి పెర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేవాలమేరకు బడిబాట కార్యక్రమంలో బాగంగా విద్యాశాఖ అధికారులతో కలిసి, బడి బయట వున్న చిన్నారులను గుర్తించి, బడిలో చేర్పిస్తున్నట్లు తెలిపారు. షాపుల యజమానులు, పాలిష్ ఫ్యాక్టీల యజమానులు చిన్నారులను పనిలో పెట్టుకోరాదని అన్నారు. కార్మిక చట్టాలను ఎవ్వరూ ఉల్లంఘించరాదని శోభారాణి పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ అబ్దుల్‌కలాం, సిఆర్‌పిలు మద్దిలేటి, కాంతారావు, మహిళా పోలీసు స్వప ్నలత తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూ్యరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**చాగలమర్రి,నవంబర్29,ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్న భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ మేనిఫెస్టో పథకాలను బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం ద్వారా ప్రజలకు వివరించారు.బుధవారం చాగలమర్రి పట్టణంలోని 217వ బూత్ పరిధిలో బూత్ ఇన్‌చార్జ్ సల్ల ధనుంజయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ టీఎన్‌టీయుసీ కార్యదర్శి గుత్తి నరసింహులు,బూత్ ఆపరేటర్లు నరేం ద్ర,చంద్రబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టోను వివరించారు.ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా భూమా అఖిలప్రియను,ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకుంటే ఇటువంటి పథకాలు ప్రజల దగ్గరకు వస్తాయని కరపత్రాల ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రూ.280 కోట్లతో.. పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రూ.280 కోట్ల పెట్టుబడితో శిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేయనున్న యాక్టివ్ ఫార్మస్యూటికల్ ఇంగ్రేడియంట్స్‌పరిశ్రమకు ఏపీఐఐసి ద్వారా 25 ఎకరాలు కేటాయించడం జరిగిందని ఈపరిశ్రమ కూడ ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారన్నారు. అదేవిధంగా ఆర్‌పిఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్వర ్యంలో రూ.90 కోట్ల పెట్టుబడితో న్యూట్రాస్యూటికల్స్ పరిశ్రమ ఏర్పాటుకు ఏపీఐఐసి ద్వారా 11 ఎకరాలు ప్రభుత్వం కేటాయిందని దీన్ని ముఖ్యమంత్రి వర్చువగా శంకుస్థాన చేశారన్నారు. ఈపరిశ్రమల ద్వారా దాదాపు 1200 మందికి ఉపాధి లభించనుందన్నారు. ముఖ్యమంత్రి హామి ఇచ్చిన మేరకు రూ.12.05 కోట్లతో పత్తికొండ మండలంలో 3.60 ఎకరాల్లో టమాటో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కానుందని దీన్నికూడ ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారన్నారు. కర్నూలు జిల్లాలో 10 మండలాలు, నంద్యాల జిల్లాలో 2 మండలాలు కలిపి మొత్తం 12 మండలాల్లో 4788 హెక్టార్‌లలో లక్షల మెట్రిక్ టన్నుల టమోట పండిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈయూనిట్‌ను ఏర్పాటు చేసు ్తందన్నారు. ఈసందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యే ్యక చర్యలు తీసుకుంటున్నారన్నారు. దాదాపు 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు కానుందనా ్నరు. ఇందులో భాగంగానే రెండు పరిశ్రమలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారన్నారు. అనంతరం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ పత్తికొండ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌ను మంజూరు చేసి మూడు నెలల కాలంలో శంకుస్థాపన ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పత్తికొండ ప్రాంతంలో దాదాపు 6 వేల మంది రైతులు టమోటా పంట సాగుచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐలా చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి ఈడి ఉమాదేవి, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భల్లాల దేవ పాత్రను తలపించేలా.. సీఎం జగన్ వైఖరి

**(మొదటి పేజీ తరువాయి ) :** టన్నెల్‌ను దాదాపు 80శాతం మేర పూర్తిచేస్తే మీరు ఇప్పుడు వచ్చి ఏదో చేసినట్లుగా ఆర్భాటాలు చేస్తూ ప్రారంభించడానికి రావడం సిగ్గుచేటన్నారు.అదే విధంగా గత తేదేపా హయాంలో రూ.401కోట్లతో పనులను ప్రారంభించి 80శాతం పూర్తిచేసింది నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని గుర్తు చేశారు.అయితే ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రూ.108కోట్లతో రివర్స్ టెండరింగ్ వేయించి నాలుగున్నరేళ్లుగా 20శాతం పనులు పూర్తి చేయడానికి నానా తంటాలుపడి ఇంకా రూ.30కోట్ల పనులు చేయాల్సి ఉండగానే సీఎం జగన్ కొబ్బరికాయ కొడతా, ప్రారంభిస్తామంటున్నందుకు సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే 2014లో చంద్రబాబు నాయుడు సీఎం అయిన తరువాత అవుకు టన్నెల్ నిర్మాణ పనులు రూ.400కోట్లతో ఎన్‌సీసీ,మైటాస్ సంస్థలు పనులు చేపట్టి 12మీటర్ల ఎత్తు,12మీటర్ల వెడల్పుతో 5.6కిలోమీటర్ల మేర రెండు సొరంగాలు తవ్వాలన్నా ప్రణాళికతో మొదలుపెట్టి తవ్వుతుండగా ఫాల్ట్ జోన్ రావడంతో చంద్రబాబు నాయుడు అవుకు సొరంగంలోని ఫాల్ట్ జోన్ పై నిపుణుల కమిటీతో అధ్యాయనం చేయించి రెండు బైపాస్ సొరంగాలు తవ్వి మట్టిపెళ్లలు ఊడిపడకుండా గడ్డర్లు ఏర్పాటుచేసి కేవలం రెండు సంవత్సరాల్లోనే బైపాస్ సొరంగాల నిర్మాణాలు పూర్తిచేసి,కుడి సొరంగంలో ఫాల్ట్‌జోన్ 350మీటర్లు పూర్తిచేసి 10వేల క్యూసెక్కుల నీటిని పంపిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు.అదే విధంగా రెండో సొరంగంలో కేవలం 160మీటర్ల ఫాల్ట్‌జోన్ పనులు మరియు లైనింగ్ పనులు మిగిలి ఉండగా ఎన్నికలు సమీపించడంతో అవి ఆగిపోయాయన్నారు.జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సంవత్సరంలోనే అవుకు రెండవ సొరంగం పనులు పూర్తిచేస్తానని చెప్పి రూ.108కోట్లతో రివర్స్‌టెండరింగ్ వేసి ఎడమ సొరంగంలో 160మీటర్ల ఫాల్ట్‌జోన్ పనులు పూర్తిచేయడానికి నాలుగున్నరేళ్లు పట్టిందన్నారు.ఇంకా ఎడమ సొరంగంలో నాన్‌ఫాల్ట్‌జోన్‌లో 800మీటర్ల లైనింగ్ పనులు మిగిలి ఉండగానే ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ప్రారంభోత్సవానికి వస్తున్నందుకు సీఎం జగన్ సిగ్గుపడాలన్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాత్రం ఈ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గోరుకల్లు రిజర్వాయర్,ఎస్సార్బీసీ మీద ఆధారపడిన రైతుల కోసం రబీ పంటకు పనికివచ్చే విధంగా రిజర్వాయర్ నిర్మించారని మిరప,ఇతర పంటలు సాగుచేసిన రైతులను భయాందోళనలకు గురిచేస్తున్నారని కావునా నీటిని ఎస్సార్బీసీ ద్వారానే విడుదల చేయాలని దాని వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు.తద్వారా అవుకులో కూడా నీరు నిలుస్తుందన్నారు.అదే విధంగా జీఎన్ఎస్ఎస్ ద్వారా గతంలో కేవలం ఫ్లడ్ వాటర్ వచ్చినప్పుడు మాత్రమే జీఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా నీటిని తీసుకుపోవాలని నాటి ప్రభుత్వాల ఉద్దేశ్యమన్నారు.మరి ఇప్పుడు బనగానపల్లె,పాణ్యం నియోజకవర్గాల్లో ఉన్న కొన్ని గ్రామాల్లో జీఎన్ఎస్ఎస్ భూభాగంలో సిమెంట్‌లైనింగ్ చేయడం వల్ల భూగర్భ జలాలు పెరగకుండా తగ్గిపోయి రైతన్నలు వేసుకున్న బోర్లు ఎండిపోతున్నాయని దీంతో రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా నిరంతరంగా మూడు సంవత్సరాలు ఫ్లడ్‌వాటర్ ఉన్నా కూడా కేవలం లైనింగ్ పనులు చేస్తున్నామని చెప్పి నీటిని వదలకుండా ఆపడం జరిగిందన్నారు.జీఎన్ఎస్ఎస్‌లో వేసిన సిమెంట్ లైనింగ్ వలన కేవలం ఒక కడప ప్రాంతానికే తప్ప బనగానపల్లె,పాణ్యం నియోజకవర్గాలకు ఒరిగిందేమిలేదన్నారు.అదే విధంగా ముఖ్యమైన నీరు తీసుకోనిపోయే ప్రాంతంలో ఎలాంటి లాభంలేదన్నారు.కావునా ఈ వైకాపా ప్రభుత్వం రైతుల బాగుకోసం ఆలోచించి 8టీఎంసీల నీటిని ఎస్సార్బీసీ ద్వారా అవుకు రిజర్వాయర్‌కు నీరును తీసుకుపోవాలని అలాగే ఏప్రిల్ నెల ఆఖరి వరకు విడతల వారిగా కాకుండా పూర్తిగా నీటిని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు కాటెడ్డి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులకు నివేదిక ఇవ్వండి -పీడి



**నందికొట్కూరు, నవంబర్ 29, ప్రభాతవార్త:** నందికొట్కూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 111 అంగన్వాడీ కేంద్రాలకు నాడు-నేడు నిధులతో మరమ్మత్తులు చేపట్టేందుకు పూర్తి నివేదిక ఇవ్వాలని నంద్యాల జిల్లా ఐసిడిఎస్ పీడి నిర్మల తెలిపారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నంద్యాల జిల్లా ఐసిడియస్ పీడి అధ్యక్షతన అధికారులతో మరియు అంగన్వాడీలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా పీడి నిర్మల మాట్లాడుతు సొంత భవనాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో మంచి నీటి సౌకర్యం, టాయిలెట్స్,విద్యుత్, పెంటింగ్స్ వేసేందుకు నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముందుగా కమిటి ఏర్పాటు చేయాలని అందులో రెండు ఏళ్ళ నుండి అయిదు ఏళ్ళు కలిగిన తల్లులు ముగ్గురు, సూపర్వైజర్, సచివాలయం ఏ.ఇ, సమీప పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కమిటీ సభ్యులుగా ఉంటారని, ముందుగా కమిటీ బ్యాంక్ ఖాతా ఏర్పాటు చేసుకోవాలని పీడి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను అన్ని హంగులతో తీర్చి దిద్దేందుకు ప్రణాళిక తయారు చేసిందని కావున కేంద్రాలలో నెలకొన్న సమస్యలను సంభందిత అధికారులతో చర్చించి నివేదికను ఇవ్వాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.డి.ఓ.లలిత, ప్రాజెక్టు సి.డి.పి.ఓ.కోటేశ్వరీ, సూపర్వైజర్లు, సచివాలయం ఏ.ఇ. పంచాయిరాజ్ ఏ.ఇ.లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గారు జోలదోరాశి రిజర్వాయరు నిదులు విడుదల చేయండి

**నంద్యాల, నవంబరు 29, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల రైతుల చిర కాల కోరె ్క అయిన జోలదోరాశి ఫైలెట్ ప్రాజెక్టు నిదుల9 విడుదల చేయాలని కుందూ పోరాట కన్వినరు కామనివేణు గోపాల్‌రెడ్డి కోరారు. బుదవారము అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు నియోజక వర్గంలో అవులో టెన్నెకల్‌ను ప్రారబించడానికి వస్తున్నారని చెప్పారు. ఈసమయములోనైనా నియోజక వర్గంలోనే ఉన్న జోలదోరాశి ప్రాజెక్టుకు నిదులు విడుదల చేస్తే ఇక్కడి రైతుల కరువు కష్టాలు తీరుతాయని చెప్పారు. దివంగత మహనేత వైయస్ రాజశేఖరరెడ్డి కాలంలోనే పునాది రాళ్ల వేయబడి తర్వాత మీరు కూడ పునాది రాళ్ల వేసి టెండర్లు పూర్తి చేయించి రైతులతో భూముల రేట్లు ఖరారు చేసుకుని వారితో అగ్రిమెంట్లు కూడా చేయించుకున్నారని చెప్పారు. డబ్బులు ఇస్తామనిటోకెన్‌లు ఇచ్చిన వారికి డబ్బులు ఇప్పించి రెండు రిజర్వాయర్ల నిర్మాణముప్రారంభ చేయాలని కోరారు. ప్రభుత్వం అ గ్రిమెంటు చేయించుకుని చాలా కాలం అయిందని రైతులు ఇబ్బందులు పడుతున్నారని అయన చెప్పారు. కావున రైతుల ఇబ్బందులను ముఖ్యమంత్రిగా అర్థము చేసుకుని నిదులు విడుదల చేయాలని కామని కోరారు.

## కల్లుకుంటలో కార్డన్ సర్చ్



**పెద్దకడబూరు, నవంబర్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున ఎమ్మిగనూరు డిఎస్పి సీతారామయ్య ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సర్చ్ చేపట్టారు. గ్రామానికి భారీ సంఖ్యలో చేరుకున్న పోలీసులు అనుమానిత ఇళ్ళలో సోదాలు చేశారు. అలాగే వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులతో శాంతి భద్రతలపై చర్చించారు. లైసెన్స్ లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోసిగి, ఎమ్మిగనూరు సిఐలు ఎరిషావళి, శ్రీనివాసులు ఎస్ఐలు మహేష్ కుమార్, సతీష్ కుమార్, వేణుగోపాల్‌రాజు, తిమ్మారెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగేశ్వర్‌రెడ్డిని అరెస్టుచేయకుండా కాలయాపన చేస్తున్న పోలీసు అధికారులు



**కర్నూలు న్యూసిటి, నవంబరు 29, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్‌గా వ్యవహరిస్తున్న లింగేశ్వర్‌రెడ్డిని అరెస్టు చేయాలని కలెక్టరేట్ ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు నేర్పాల్సింది పోయి ఆయన విద్యార్థినీలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తు విద్యార్థినీలను తొలగదీసుకుంటూ లైంగికంగా వేధిస్తున్నారని ఎస్ఎఫ్ఐ స్పందనలో జాయింట్ కలెక్టరుకు వినతిపత్రం ఇచ్చిన ప్రధాన పత్రికలు ప్రచురించినా ఇంత వరకు అధికారుల నుండి ఏమి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని వారన్నారు. అదేవిధంగా పొట్టకూటి కోసం పిజిలు, డిగ్రీలు చేసిన మహిళా ఉపాధ్యాయులను లైం గికంగా వేధిస్తున్నారని బహిర్గతం అయినా ఏవరు కూడ చర్యలు తీసుకోలేదని వారన్నారు. ప్రజాప్రతినిధుల అండ, డబ్బు వుంటే ఏమిచేసినా చెలు ్లతుందాని పోలీసులను ప్రశ్నించారు. కాబ్బటి ఇప్పటికైనా జిల్లా కలెక్టరు, ఎస్పీ వెంటనే స్పందించి లింగేశ్వ ర్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. నగర అధ్యక్షుడు అమర్, నగర ఉపాధ్యక్షులు భాస్కర్, సహాయ కార్యదర్శి మల్లేష్, నగర నాయకులు తేజ, యోగి మధు పాల్గొన్నారు.

### రూ 422కోట్ల విలువైన 5ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంబించిన

## సియం పత్తికొండలో 12 కోట్లతో టమోటా ప్రాజెసింగ్

### ఓర్వకల్లు వద్ద రూ 370 కోట్లు పెట్టుబడి 1135 మందికి ఉపాది

**నంద్యాల, నవంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 422కోట్ల విలువైన ఫుడ్ ప్రాసెసింగ్ పనులను వర్చు వల్ ద్వారా బుదవారము ప్రారంబించారు. ఇందులో బాగంగా కర్నూలు,నంద్యాల జిల్లాలో కూడా వీటిని వర్చు వల్ ద్వారా సియం ప్రారంబించారు. అందులో కర్నూలు జిల్లాలోని పత్తికొండలో టమోట ప్రాసెసింగ్ యునిట్‌కు సంబందించిన కొద్ది రోజుల క్రితము పత్తికొండకు అయన వెల్లినప్పుడు ఈ యూనిట్ ఏర్పాటు దిశగా అడుగులు వేయమని అదేశించారు. కొద్ది కాలంలోనే అదికారుల కృషితో ఇవాళ కార్యరూపమునకు వచ్చి శంకుస్థాపనకు వచ్చిందని రూ 12కోట్లపెట్టుబడితో టమోటా ఫుడ్ ప్రాసెసింగ్‌యూనిట్‌కు వర్చు వల ద్వారా పత్తికొండలో శంకుస్థాపన చేసుకున్నాయని సియం చెప్పారు. అదే మాదిరిగా ప్రతి ఒక్కరు అంతే వేగములో అడుగులు ముందుకు వేయాలని సియం కోరారు. అలాగే నంద్యాల జిల్లాలోని ఓర్వకల్లు గొట్టిపాడు వద్ద ఫార్మా (ఎపిఐ) యూనిట్ ఏర్పాటు చేయనున్న సిగాచి ఇండస్ట్రీస్ శంకుస్థాపనను కూడ వర్చు వల్ ద్వారా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఇందులో రూ 280 కోట్లపెట్టుబడి 850మందికి ఉద్యోగాలు వస్తాయనిసి యం చెప్పారు. అలాగే అదే గొట్టిపాడు వద్ద న్యూట్రాస్యూ టికల్స్ ప్లాంటును ఏర్నాట్లు చేయనున్న అర్‌పియస్ ఇండస్ట్రీ స్‌ఇండస్ట్రీ ఏర్నాటు పనులకువర్చు వల్ ద్వారా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు ఇందులో90 కోట్ల పెట్టుబడి పెట్టగా 285మందికి ఉద్యోగాలు లబించనున్నాయి. ఏడాదికి 4170 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి ఇక్కడనుండి అవుతుందని ముఖ్యమంత్రి వర్చు వల్ ద్వారా చెప్పారు.

## రుద్ర జ్యువెలరీ షాపును ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ



**కర్నూలు విద్య, నవంబరు 29, ప్రభాతవార్త:** నగరంలోని పార్కు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర జ్యూవెలరీ షోరూంను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈసందర ్భంగా షోరూం నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. రుద్రజ్యూవెలరీ షోరూంను ప్రారంభించిన టీజీ ప్రతే ్యక పూజ కార్య క్రమాల్లో పాల్గొ న్నారు. కార్యక్రమంలో రుద్ర జ్యువెలరీ షోరూం నిర్వాహకుడు కృష్ణ కీర్తన్‌తో పాటు మాజీ డిప్యూటి మేయర్ మురళీదర్‌గౌడ్, సిటికెబుల్ జనరల్ మేనేజరు ఎస్‌కె మహేష్ తదితరులు పాల్గొన్నా రు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ షోరూం నిర్వాహకులు తమ షోరూంలో అభరణాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరంలో కార్పొరేట్ నగరాల స్థాయిలో షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. యువకుడైన కృష్ణ కీర్తన్ చదువు పూర్తి అయిన వెంటనే ఉద్యోగం కోసం వేచిచూడకుండా తమ సాంప్రదాయ వ్యాపారంలోకి అడు గుపెట్టడం అభినందనీయమన్నారు. రెగ్యులర్ షోరూంకు భిన్నంగా రుద్ర జ్యువెలర్స్‌లో వెండి అభరణాలను బంగారు కోటింగ్‌తో రూపొందించి ప్రజలకు అందుబాటులో ఉంచడం సంతోషకరమన్నారు. రుద్ర జ్యువెలరీ షోరూం వ్యాపారంలో విజయవంతమై మరిన్ని బ్రాంచిలు ఏర్పాటు చేయాలని, అకాంక్షించారు. షోరూం నిర్వాహకులు కృష్ణ కీర్తన్ మాట్లాడుతూ తమ షోరూంను టీజీ వెంకటేష్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. తమ వద్ద బంగారు అభరణాల మాదిరే బంగారు కోటింగ్ వెండితో అభరణాలు అందరికి అందుబాటు ధరల్లో లభిస్తాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో అధ్యాత్మిక గురువు పూజలు



**మహానంది, నవంబరు 29, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం అనంతపురం జిల్లాకు అధ్యాత్మిక గురువు అల్వకొండ శివశంకరస్వామిజీ వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజకార్యక్రమాలు వేదపండితుల అశీర్వచనం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, శాంతారాంబట్, రాజేశ్వరశర్మ తదితరులు ఉన్నారు.

## ఎపికి మళ్లీ జగన్ననే ముఖ్యమంత్రి కావాలి

– కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**గూడూరు, నవంబర్ 29 , ప్రభాతవార్త :** గూడూరు మండలం చనుగొండ్ల గ్రామంలో బుధవారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు జనన్నే ముఖ్యమంత్రి కావాలనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ్య ఇక ్కడకు వచ్చిన ప్రజలతో మాట్లాడారు. గత నాలుగున్నర ఏళ్ళ పాటు ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టిని పథకాలు ఆంధ్రలో జరిగాయని ఈ ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోప ్షన్ సభ్యుడు దవుల, సచివాలయ ప్రచార కార్యదర్శి వహేశ్వరరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు. అనంతరం కోడుమూరు, సి.బెళగల్ మండలాల్లో కూడా ఇదే కార్యక్రమాలను ఎమ్మెల్యే సుధాకర్ నిర్వహించారు.

## నేషనల్ హైవే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం..

**: అనుమతుల పేరుతో అక్రమంగా ఎస్ఆర్ఎంసి కాల్వబిలుకు తరలింపు : పట్టించుకోని అధికారులు**



**జూపాడుబంగ్లా, నవంబర్ 29, ప్రభాతవార్త :** జాతీయ రహదారి 340సి పనులకు ఎస్ఆర్ఎంసి కాల్వ సుద్ద బిలుకును యధేచ్ఛగా రాత్రి వేళ్లలో అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కర్నూలు నుండి ఆత్మకూరు వరకు (60 కిలో మీటర్లు) 340సి జాతీయ రహదారి నిర్మాణం పనులను పిఎస్‌కె కంపెనీ దక్కించుకుంది. అయితే ఈ పనులను పిఎస్‌కె కంపెనీ సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించినట్లు తెలుస్తోంది. జూపాడుబంగ్లా పోలీసుస్టేషన్ నుండి సుమారు 3 కిలో మీటర్ల వరకు సబ్ కాంట్రాక్టును వినయ్ కంపెనీ యాజమాన్యానికి అప్పగించినట్లు తెలుస్తోంది. పిఎస్‌కె కంపెనీ వారు నేషనల్ హైవే పనుల కోసం 10వేల క్యూబిక్ మీటర్ల సుద్ద బిలుకు కోసం రూ 13.50 లక్షలు ప్రభుత్వానికి చెలాన్ రూపంలో చెల్లించారు. దీంతో తెలుగు గంగ సబ్‌డివిజన్-1 అధికారులు బిలుకును రోడ్డు పనుల కోసం తరలించుకోవచ్చని అనుమతులు ఇచ్చారు. ఎస్ఆర్ఎంసి కాల్వ 12.260 మీటర్ల నుండి, అప్రోచ్ ఛానల్ 1 వ కిలోమీటరు నుండి బిలుకు తరలించాలని అధికారులు ఇచ్చిన అనుమతుల్లో పేర్కొన్నారు. అదే విధంగా ఈ బిలుకును అనుతిలేని వాహనాల్లో తరలించ రాదని, ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే బిలుకును తరలించాలనే షరుత్తులు ఉన్నాయి. పైన పేర్కొన్న షరుతులను ఉల్లంఘిస్తే ఎటువంటి కారణాలు చూపకుండా ఇచ్చిన అనుమతులను ఎపుడైన రద్దు చేసే అధికారం తెలుగు గంగ సబ్‌డివిజన్-1 ఈఈకి ఉంటుందని, నిభందనలు ఉల్లంఘించినట్లు గుర్తించినట్లైతే అమలులో ఉన్న నిభందనల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అయితే సంబందిత కాంట్రాక్టర్ అధికారుల కళ్లుకప్పి నిభందనలను భేఖాతర్ చేస్తూ అప్రోచ్ చానల్ 1 వ కిలో మీటరు సమీపంలో రాత్రి వేళ్లలో అక్రమంగా పెద్ద పెద్ద ప్రోక్లైన్‌తో టిప్పర్లలకు నింపుకుని తరలిస్తున్నారు. రాత్రి వేళ్లల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యాంగా ఎస్ఆర్ఎంసి కాల్వ సుద్ద బిలుకును గత మూడు రోజులుగా తరలిస్తున్నారని చాబోలు గ్రామస్తులు ఆరోపించారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనుమతుల ముసుగులో రాత్రి వేళ్లల్లో అక్రమంగా బిలుకు తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిభందనలు ఉల్లఘించి అక్రమంగా రాత్రి వేళ్లల్లో అనుమతి లేని వాహనాలతో అక్రమంగా బిలుకు తరలించే కాంట్రాక్టర్ పై విచారణ చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి, టిప్పర్లను, ప్రోక్లైన్లను సీజ్ చేయాలన్నారు.

## ముఖ్యమంత్రితో చర్చించి వేంపెంట పవర్‌ప్లాంట్ రద్దునకు కృషి చేస్తా

– ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్



**పాములపాడు రూరల్, నవంబరు29, ప్రభాతవార్త :** వేపెంట గ్రామంలో మధ్యలో నిర్మించ తలపెట్టిన పవర్ ప్లాంట్ నిర్మాణ అనుమతులు రద్దు జీవోను రాష్ట్రముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వేంపెంట గ్రామ ంలో మానమ్మకం నువ్వే జగనన్న పల్లెకు పోదాం కార్యక్ర మంలో ఎంఎల్ఏ పాల్గొని ప్రసంగించారు. కేసి ఆయకట్టు కింద రహదారి నిర్మాణపు పనులు చేపడుతామని తెలిపారు. మెట్టభూ మికి సాగు నీరు అందిచేందుకు గ్రామంలో రెండు మినీ ఎత్తిపోతల పథకాల మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. నవరత్నాల పథకాల కార్యక్రమంలో గ్రామంలోని లబ్ధిదారులకు రూ.29 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని ఎంఎల్ఏ వెల్లడించారు.

## కడుపు నొప్పి తాళలేక రైతు ఆత్మహత్య

**ఉయ్యాలవాడ, నవంబర్29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలో రైతు కడుపు నొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఉయ్యాలవాడ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మేరకు గ్రామానికి చెందిన నగిరి నాగేంద్ర(38) అనే రైతు గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడన్నారు. ఈ క్రమంలో బుధవారం భరించలేనంత కడుపునొప్ ్ప రావడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మృతుడికి ధరణి, నీలు అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. ఈ మేరకు మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**ఆదోనిటౌన్, నవంబర్29, ప్రభాతవార్త;** ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని బీజేపీ ఆదోని అసెంబ్లీ కన్వీనర్ శ్రీరాములు, అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజుగౌడ్‌లు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ అధ్యక్షతన అసెంబ్లీ పరిధిలోని ముఖ్య నాయకుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన అసెంబ్లీ కన్వీనర్‌లను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలైన తాగునీరు, డ్రెయినేజీ, ఇతర సమస్యలపై క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులతో కలిసి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికార యంత్రాంగంతో కృషి చేయిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం కోట్ల రపాయలను వెచ్చించి జలజీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు అందించాలనే సంకల్పం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నీటిఎద్దడి తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగంతో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అన్యభాషా కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, రాష్ట్ర కార్యదర్శి సావిత్రి, రాష్ట్ర నాయకులు విట్టా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, పట్టణాధ్యక్షుడు మహాదేవ్, ఉరుకుందుగౌడ్, నాగార్జున, దేవేంద్ర, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపికి రోజులు దగ్గరపడ్డాయి..!



**ఆస్పరి, నవంబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిపాలిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఆలూరు టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిగలి, బిణిగేరి గ్రామాల్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదుకోట్ల ఆంధ్రుల భవిష్యత్తు గ్యారెంటీ ఇస్తూ తెదేపా హామీలుగా ఇస్తున్న సంక్షేమ పథకాలు, మహాశక్తి పథకం కింద 18ఏళ్ల ఆడబిడ్డ నిధి రూ.1500లు, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికి ఒక్కొక్కరికి రూ.15వేలు, దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు రూ.20లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద రూ.3వేలు, ప్రతిరైతుకు రూ.20వేలు, బిసిలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. ఇంటింటికి మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబును గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, మాజీ జడ్‌పిటిసి సభ్యులు మురళీధర్‌రెడ్డి, రఘురెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణయాదవ్, ఎంపిటిసిలు నరసప్ప, రహంతుల్లా, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్లు గోవిందు, సంజన్న, ముత్యాలరెడ్డి, మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, శ్రీనివాసగౌడ్, మాజీ ఎంపిటిసి ఎల్లప్ప, గోపాల్, బద్రి, నారా యణ, శ్రీనివాసులు, వెంకటేష్, చిదానంద, రంగస్వామి, షేక్షావలి, చంద్రశేఖర్ చౌదరి, ప్రభాకర్ నాయుడు, రఘు, ఉహీ యాదవ్, రాజ్‌కు మార్, సతీష్‌కుమార్, కృష్ణమూర్తి, మునిస్వా మి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సిద్దు, రవితేజ, తెదేపా కార్యకర్తలు తదితరులున్నారు.

## సాగునీరు అందించి కరువు, వలసలను నివారించాలి



**కౌతాళంరూరల్, నవంబర్29, ప్రభాతవార్త;** కౌతాళం మండలంలో ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందిస్తే కరువు వలసలను నివారించవచ్చని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య, టీడీపీ నాయకులు చెన్నబసప్ప బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ముందు తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించాలని, కరువు సహాయ చర్యలు చేప్టాలని, డిసెంబర్ నెల ఆఖరి వరకు ఎల్ఎల్‌సీకి నీరు వదలానిఇ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల మండలంలో నిత్యం కరువుతో అల్లాడుతున్నన నాయకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టి మండలంలో ఉపాధి పనులు 200 రోజులు కల్పించి, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో ఎల్ఎల్‌సీ నీరు ద్వారా, బావులు ద్వారా బోర్లు ద్వారా తుంగభద్ర నది నీటి ద్వారా రైతులు వర్షం మీద ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్ననరన్నారు. ఈ యేడాది సరైన వర్ ్లఉ లేక ఎకరాకు రెండు, మూడు క్వింటాల్ మాత్రమే పత్తి దిగుబడి వస్తుందని, అలాగే మిరప రైతులు దిగుబడి ఒక క్వింటాలు కూడా రాని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. శాశ్వత కరువు, వలసలు నివారణ జరగాలంటే మేలిగనూరు వద్ద తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించి రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలన్నారు. ఈ సదస్సులో రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశులు, ఈరన్న, రైతుసంఘం నాయకులు రామలింగ, రామాంజనేయులు, తెలుగు రైతుసంఘం నాయకుఉ వెంకటపతిరాజు, కాత్రికి మాజీ సర్పంచ్ చంద్ర, పొదలకుంట సర్పంచ్ రంగస్వామి, రైతు కూలీ సంఘం నాయకులు జగదీష్, నాగేంద్ర, సీపీఐ నాయకులు ఈరన్న, కేవీపీఎస్ మండల కార్యదర్శి మారయ్య, నాయకులు బసవ, తాయప్ప, పంచాయతీ కార్మికులు, గ్రామసేవకులు, మాజీ సర్పంచులు, 12 గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యం..!



**హొళగుంద, నవంబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు, యువనేత గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మార్లమడికి గ్రామంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమానికి మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సచివాలయంలో సర్పంచ్ యంకప్ప తనయు డు రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబు హయాంలో ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి న దుస్థితి ఉండేదన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవినీతి లేకుండ, మధ్యవర్తుల బెడద లేకుండ వాలంటరీల ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటి వద్దకే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇంతమంచి పాలన రాష్ట్రానికి అందిస్తున్న జగనన్న మళ్లీ సిఎం కావాలా..లేక మాయమాటలు చెప్పే చంద్రబాబు..కావాలా..అని ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు గుమ్మనూరు మహేంద్ర, వైకాపా కోకన్వీనర్ బీరప్ప, మండల కన్వీనర్ షఫీవుల్లా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ కోగిలతోట శేషప్ప, ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా, సచివాలయ కన్వీనర్ ఇంగళదహాల్ మల్లికార్జున, వైకాపా సీనియర్ నాయకులు రామకృష్ణ, సోమిరెడ్డి, హైస్కూల్ చైర్మన్ సిద్దయ్య, కోగిలతోట మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు చంద్రప్ప, కోగిలతోట సర్పంచ్ తనయుడు నాగప్ప నాయుడు, ఎంపిటిసిలు మల్లయ్య, సింధువళం హనుమప్ప, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్ల అప్లికేషన్లు పెండింగ్‌లో

**కర్నూలు అర్బన్, నవంబరు 29, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నాలుగైదు నెలలుగా పెండింగ్‌లో ఉన ్న సదరం స్లాట్ అప్లికేషన్ బుకింగ్ కొరకు అప్ల్లయి చేసుకున్న బాధితులు, అంగవైకల్యంతో బాధపడుతున ్నవారు ప్రభుత్వం ఇచ్చే సదరం సర్టిఫికెట్లు అంగవైకల్యం ఉన్నవారికి పరీక్ష చేసి డాక్టరు ఇచ్చే సర్టిఫికెట్ కొరకు ఎన్నో నెలలుగా సదరం స్లాట్ ఆన్‌లైన్‌లో అప్లయి చేసుకున్న వారికి ప్రభుత్వాసుపత్రిలో పరీక్ష చేయడానికి నెలల తరబడి సమయం తీసుకుంటున్న అసుపత్రి సిబ్బంది అంగవైకల్యంతో ఉన్న వారు ఆసుపత్రికి వచ్చి ఎదురుచూడాల్సిన దుస్థితి తలెత్తింది. సదరం సర్టిఫికెట్ అంగవైకల్యానికి ఇచ్చేవారికి ప్రభుత్వం తరుపున పెన్షన్ వస్తుంది. చిన్న ఆశ వల్ల అర్థికపరిస్థితులు కొంతమేర అయినా ఇంట్లోవారికి భారంకాకుండా ఉండాలని వచ్ ్చ పెన్షన్‌తోటీ తమ మందుల ఖర్చులకు డబ్బులు లేక ఇంట్లోవారి మీద మరింత భారంతో తెలిపారు. సదరం సర్టిఫికెట్ కొరకు రాబోయే ఎన్నికల కోడ్ కారణంగా ఇంకొంతకాలం సమయం పట్టె అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వాధికారులు ముందు చర్యలు తీసుకొని ఇంకొంత సమయం పొడిగించమని బాధితులు వేడుకుంటున్నారు. కొత్త ఫించన్లు అప్లయి చేసుకొని ఈనెల లాస్ట్‌వరకు సమయం ఉంది దాదాపు ఆగస్టు నుండి అప్లికేషన్ పెట్టుకున్నవారు సదరం అఫీసు చుట్టు కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. సదరం సర్టిఫికెట్ల కొరకు అప్లయి చేసుకున్న లబ్దిదారులకు సచివాలయంలోకి వెళ్లి అసుపత్రి సిబ్బంది చెప్పిన సమయానికి డౌన్‌లోడ్ చేయడానికి వెళ్లితే పెండింగ్ అసుపత్రిలోనే అంటూ చూపించడంతో అర్జీదారులు లబోదిబోమంటున్నారు. సదరం సర్టిఫికెట్ స్లాట్ అర్జీలకై ప్రభుత ్వ అధికారులు దీనిపై దృష్టిపెట్టి ఇంకొంత సమయం ఇవ్వాలని వేడుకుంటున్నారు.

## దళితుల రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న చట్టాలు వారి మీదే ప్రయోగించడం విడ్డూరం..

**ఆదోని రూరల్, నవంబరు 29, ప్రభాతవార్త :** దళితుల రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న చట్టాలు వారి మీదే ప్రయోగించడం విడ్డూరంగా ఉందని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. బుధవారం పట్టణంలోని ఇందిరానగర్, నాయీబ్రాహ్మణ కాలనీలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం దళితులపై దాడులు, హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో దళిత వర్గాలు ఈ జగన్‌మోహన్‌రెడ్డిని భుజాల మీదకి ఎక్కించుకుని అధికార పీఠం కూర్చోబెట్టారని మరి దానికి ప్రతీకారం తీర్చుకోవాలన్నారు. అలాగే దళితుల మీద ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు



పెట్టిన ఘనత కూడా ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. నేడు ఎస్‌సి కార్పొరేషన్‌ను నిట్ట నిలువునా చంపేశాడన్నారని మాల, మాదిగ, రెల్లి అని మూడు కార్పొరేషన్లకు కనీసం మూడురూపాయలు నిధులు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. అదేవిధంగా గోనబావి దళితులపై దాడి చేస్తున్నా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఎన్నికలకు మూడు నెలల సమయం మాత్రమే ఉందని జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, పట్టణ మైనార్టీ నాయకులు సాదిక్ వలి, పట్టణ ఉప్పరసంఘం శాంతమూర్తి, ఎరుకుల శేషు, ఎరుకుల గోపాల్, రాఘవేంద్రరెడ్డి, బాబురావు, తెర్నేకల్ కృష్ణ, వీఎం తిక్కన్న, బీఎం కృష్ణ, విరుపాక్షి, భారత్ వీరేష్, నాగేంద్ర, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆతహ్మత్య



**ఆదోనిలీగల్, నవంబర్29, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆదోని-ఇస్వీ రైల్వేస్టేషన్‌ల మధ్య బుధవారం ఉదయం 9;50 గంటల సమయంలో కి.మీ. 495/29 అప్‌లైన్ ట్రాక్ వద్ద బోయ చిన్నరంగన్న(50) అనే వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదోని పట్టణంలోని వాల్మీకినగర్‌కు చెందిన చిన్నరంగన్న హమాలీ పనికి పోకుండా ఇంటి వద్దఏ ఉండగా ఇంట్లో వాళ్లు పనికి పోకుంటే ఇంట్లో గడవు పనికి వెళ్లాలని చెప్పినందుకు, జీవితంపై విరక్తి చెందిన చిన్న రంగన్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు విచారణలో తేలిందని రైల్వే ఎస్ఐ ఎం.రామస్వామి తెలిపారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు విలేకరులకు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.